quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

**విలేకరులు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 275 | బుధవారం 01 జూలై 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# వీం

**వివ**

హైదరాబాద్ సిందీ.

హైదరాబాద్ సిందీ.

# ఓట్లు వేసిన ప్రజల్ని.. జెండా మోసిన కార్యకర్తల్ని

# మర్చిపోం



**పేరూరు ప్రాజెక్టుకు నీరిచ్చి మాట నిలబెట్టుకుంటాం**

**తగరకుంట విజయోత్సవంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**

**విజయోత్సవంలో పాల్గొన్న మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి**

**పరిటాల శ్రీరామ్ ఇద్దరు ఎమ్మెల్యేల్ని గెలిపించారు.. పరిటాల సునీత**

**రాక్షస పాలనను పాతాళానికి తొక్కేసారు.. మంత్రి సవిత**

**ఎవరికీ అన్యాయం జరగనివ్వం.. ఎంపీ పార్థసారథి**



**రాప్తాడు, జూలై 2 క్విక్ టుడే న్యూస్ :** మాపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలను, జెండా మోసిన కార్యకర్తలను ఎప్పటికీ మరువమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఎన్నికల్లో భారీ విజయం నేపథ్యంలో కనగానపల్లి మండలం తగరకుంటలో భారీ విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి కురుబ సవిత, ఎంపీ పార్థసారథిలు పాల్గొన్నారు. వందలాది మంది కార్యకర్తలు, నాయకుల మధ్య ఊరేగింపు సాగింది. డప్పులు, ఈలలు, కేకలు, పూల వర్షం కురిపిస్తూ కార్యకర్తలు అభిమానం చాటుకున్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన పరిణామాల గురించి మాట్లాడారు.

**పేరూరు ప్రాజెక్టుకు నీరు ఇస్తాం : పరిటాల సునీత**

ఐదేళ్లుగా రాప్తాడు నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ఆ రాక్షస పాలనకు స్వస్తి పలికారని సునీత అన్నారు. ప్రజలు ఇంత భారీ మెజార్టీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ఈ ప్రాంతానికి సాగునీరు ఇస్తామని చెప్పామని.. దానిని ఎప్పటికీ మరువమన్నారు. ముఖ్యంగా పేరూరు ప్రాజెక్టుకు గతంలో 804కోట్ల రూపాయల నిధులు తీసుకొస్తే.. ఒక అసమర్థ ఎమ్మెల్యే వలన పనులు ముందుకు సాగలేదన్నారు. కనీసం రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదన్నారు. అందుకే భూములిచ్చిన ప్రతి రైతుకు పరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు మొదలు పెడతామని... పేరూరు ప్రాజెక్టుకు నీరు ఇచ్చితీరుతామన్నారు. ఇప్పటికే మన ప్రభుత్వం వచ్చిన తరువాత 4వేల రూపాయల పింఛన్ ఇచ్చామని.. కచ్చితంగా మిగిలిన హామీలు కూడా విడుతల వారిగా అమలు చేస్తామన్నారు. ఈ ప్రాంతానికి ఫ్యాక్షన్ వద్దని.. అభివృద్ధి వైపే అందరు దృష్టి పెడుతామన్నారు. పరిటాల శ్రీరామ్ కచ్చితంగా మీకు అండగా ఉంటారని.. ఏ కష్టం వచ్చిన మీరు చెప్పుకోవచ్చన్నారు. ధర్మవరం, రాప్తాడులో ఇద్దరు ఎమ్మెల్యేల్ని పరిటాల శ్రీరామ్ గెలిపించారని.. అదే సమయంలో ముగ్గరు మాజీ ఎమ్మెల్యేల్ని ఇంటికి పంపించారన్నారు.

**జెండా మోసిన కార్యకర్తకు న్యాయం చేస్తాం : పరిటాల శ్రీరామ్**

తగరకుంట ప్రజలు చరిత్రలో నిలిచిపోయే విధంగా మెజార్టీ ఇచ్చారని.. ఇక్కడ ఓట్లు వేసిన ప్రజల్ని.. జెండా మోసిన కార్యకర్తను మరువమని ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు పడిన ప్రజలు.. అందరికీ గుర్తుండిపోయే విజయాన్ని ఇచ్చారని అన్నారు. పార్టీ కోసం ఎంతో మంది కష్టపడ్డారని.. వారందరికీ న్యాయం చేస్తామని అన్నారు. చిన్న చిన్న స్పర్థలను పక్కన పెట్టి... మీకు ఏ అవసరం ఉన్న మాతో సంప్రదించవచ్చన్నారు. ప్రజల్లో కసి రేపడానికి ప్రకాష్ రెడ్డి మాటలే కారణమన్నారు. నేను ఓడిపోతే మీసం తీయించుకుంటానన్న ప్రకాష్ రెడ్డి మాటలే ఇంత పని చేశాయన్నారు. ఆయన కచ్చితంగా మీసం తీయించుకుంటారని.. దాని గురించి మనం మాట్లాడి సమయం వృథా చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీలు, అభివృద్ధిపైనే దృష్టి పెడుదామని శ్రీరామ్ అన్నారు.

**రాప్తాడు ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది పరిటాల కుటుంబమే : మంత్రి సవిత**

గతంలో మా తండ్రి మంత్రిగా ఉన్నప్పుడు ఈప్రాంతంలో అభివృద్ధి కనిపించిందని.. ఆ తర్వాత పరిటాల రవి, పరిటాల సునీతలే ఇక్కడ అభివృద్ధి చేశారని మంత్రి సవిత అన్నారు. ఐదేళ్ల పాటు ప్రకాష్ రెడ్డి అరాచక పాలన ఇక్కడ సాగిందని.. అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. జగన్ రెడ్డి దోచుకునే పనిలో ఉంటే.. ప్రకాష్ రెడ్డి సెటిల్మెంట్లకు పరిమితమయ్యారన్నారు. ఈ రాక్షస పాలన పోయిన తర్వాత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని.. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలు కూడా నెరవేరుస్తున్నారన్నారు. నేను మంత్రి అయ్యాక పరిటాల సునీత విద్యార్థులకు బీసీ గురుకుల పాఠశాలల్లో సీట్లు పెంచమని అడిగారని.. అదే ఆమెకు పిల్లల చదువుల పై ఉన్న శ్రద్ధ అన్నారు. కచ్చితంగా వచ్చే ఏడాది నుంచి సీట్లు పెంచుతామని.. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తామన్నారు...

**అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబును అవమానించారు : ఎంపీ పార్థసారథి**

రాష్ట్ర ప్రజలు దేన్ని అంత తేలిగ్గా మర్చిపోరని.. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబును అవమానించారని.. అందుకే ఆ అసెంబ్లీలో వారికి 11సీట్లు మాత్రమే మిగిల్చారని ఎంపీ పార్థసారథి అన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని.. దీనిని సరిచేయాల్సిన బాధ్యత చంద్రబాబు తీసుకున్నారన్నారు. ఇప్పటికే సంక్షేమ పథకాల అమలు ప్రారంభమైందన్నారు. మరోవైపు ఈ రాక్షస పాలనలో ఎన్నో దెబ్బల్ని తట్టుకుని జెండా మోసిన కార్యకర్తల్ని ఎప్పటికీ మర్చిపోమన్నారు. వారికి తగిన విధంగా న్యాయం చేస్తామని.. దీనికి అందరం కట్టుబడి ఉంటామన్నారు.



## కమలపాడు గ్రామంలో

# పెన్షన్ల పండుగ

**పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకుడు ఎర్రి స్వామి**



**వజ్రకరూర్ జూలై 2, క్విక్ టుడే న్యూస్ :** మండల పరిధిలోని కమలపాడు గ్రామంలో నూతన పింఛన్లు పంపిణీ చేసిన తెలుగు తమ్ముళ్లు. తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ ఆదేశాల మేరకు కమలపాడు గ్రామంలో జులై ఒకటో తారీకు తెల్లవారుజామున 6 గంటలకు ప్రతి పింఛన్ దారుల ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడుచేపట్టిన పథకాల గురించి చెబుతూ చంద్రబాబు నాయుడు 3000 నుంచి 4000 పెంచిన అమౌంటు, ఏప్రిల్, మే, జూన్, నెలలకు సంబంధించిన 1000 రూపాయలు, 3000o4000, మొత్తం 7000 వేల రూపాయలు ఇవ్వడం వారికి అదృష్టంగా భావిస్తూ పింఛని దారులు నందమూరి తారక రామారావు చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలబిషేకం చేసి కేకు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లాలు, ఏరి స్వామి, పెదన్న తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనడం జరిగింది.

## నేడు ఉచిత డీఎస్సీ

# కోచింగ్ సెంటర్ ప్రారంభం

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం ,జులై 2, క్విక్ టుడే న్యూస్ :** పట్టణంలోని మార్కెట్ యార్డులో నేడు 9.30 గంటలకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం


# రాయితీ కల్పించాలి

**తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ**

**అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలి: సద్దాం**

**జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లండి**

**జర్నలిస్టులకు ఉచిత టోల్గేట్ సౌకర్యం కల్పించాలి: టిజెఎస్ఎస్**



**హైదరాబాద్, జూలై 02, క్విక్ న్యూస్ టుడే:**
తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలో డీఈవోలు ఇస్తున్న సర్క్యులర్ ను సైతం పట్టించుకోకపోవడం బాధాకరంగా ఉందని ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ కచ్చితంగా అందించే విధంగా చూడాలని కోరారు. జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం గౌటి రామకృష్ణ మాట్లాడుతూ కొన్ని సంస్థలు అక్రిడేషన్ కార్డులను అమ్ముకుంటున్నాయని, వాటిపై కఠిన చర్యలు చేపట్టాలని విన్నవించామన్నారు. చెన్నై ప్రభుత్వం తరహా పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50% రాయితీ కల్పించాలని కోరామన్నారు. జర్నలిస్టులకు ఫ్రీ టోల్గేట్ అమలు తో పాటు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సూచించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు సద్దాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు చాలా ఇబ్బందులు కలిగాయని ప్రస్తుతం రేవంత్ సర్కార్ ఈ సమస్యలపై దృష్టి సారించి తీర్చాలన్నారు. అదే విధంగా జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేస్తామని సద్దాం తెలిపారు. జర్నలిస్టుల సమస్య పై ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారని చెప్పారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ యాలాల, జాయింట్ సెక్రెటరీ శంకర్, ఉపాధ్యక్షుడు వెంపటి విజయ్ కుమార్, కోశాధికారి సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణమోహన్, ప్రసాద్, కార్యవర్గ సభ్యులు అబ్బాస్ , సమీర్, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌కు

# శుభాకాంక్షలు

### తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి.జులై 2. (క్విక్ టుడే ) :** రాజ్ భవన్ లో తెలంగాణ శాసన సభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సి.పి రాధాకృష్ణన్ ను, తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బోకే ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహాచార్యులు, ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.జులై 2.( క్విక్ టుడే ) :** బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల ఎమ్మార్వోలకి నిరుద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గం లోని 4 మండలాల ఎమ్మార్వోలకి వినతిపత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో బీజేవైఎం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్ మాట్లాడుతూ నీళ్ళు - నిధులు - నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది అని విమర్శించారు . ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉందిఅన్నారు. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది ఉన్నారు . కావున మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్ళమని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యామ్, బీజేవైఎం జిల్లా నాయకులు శ్రీకాంత్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్, శంకర్, బీజేవైఎం పట్టణ కార్యదర్శి అక్షయ్ కుమార్, బీజేవైఎం మండల నాయకులు బిక్షపతి, రాంబాబు, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన
## జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్





**చెన్నూర్, జూలై 02. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూరు నియోజకవర్గం కోటపల్లి మండలం ఈరోజు 75వ వనకోత్సవము మొక్కల నాటే కార్యక్రమంలో గౌరవ మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ కుమార్ గారితో కలిసి కోటపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న కోటపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మంత్రి సురేఖ రామయ్య ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి పర్యావరణాన్ని,పరిరక్షించాలి అన్నారు. కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ కిషన్, ఎంపీడీవో ఆకుల భూమన్న, ఎంఈఓ తిరుపతి రెడ్డి, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ కృష్ణమూర్తి, ఏపీఓ బాలయ్య, ఎం పి ఓ ములుకల్ల సత్యనారాయణ రెడ్డి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఈజీఎస్ సిబ్బంది,టెక్నికల్ అసిస్టెంట్స్, ఉపాధ్యాయులు స్కూల్ పిల్లలు,పాల్గొని పాఠశాల చుట్టూ ఆవరణలో మొక్కలు నాటారు.

## నేడు ఆత్మీయ వీడ్కోలు సమావేశం

గుండాల, క్విక్ టుడే, బుధవారం మండల పరిషత్ కార్యాలయం గుండాలలో ఉదయం 11 గంటల ప్రాంతంలో నిర్వహించబోయే మండల పరిషత్ పాలకవర్గ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి అందరూ ఆహ్వానితులే. మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు మీడియా ప్రతినిధులు ఈ ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి సకాలంలో హాజరై విజయవంతం చేయగలరని గుండాల మండల ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్ తెలిపారు.

## నేడు, రేపు అన్ని జిల్లా కార్యాలయాల్లో

# ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

### ప్రభుత్వ కార్యాలయాలు, ఆవరణలు శుభ్రంగా ఉండాలి
### ముఖ్యంగా టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచాలి
### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.జులై 2. (క్విక్ టుడే ) :** ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రతలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యాలయాలలో బుధ, గురువారాలు రెండు రోజులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఈ విషయమై జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కార్యాలయాలలో శానిటేషన్ సరిగా ఉండటం లేదని, టాయిలెట్లు సరిగా లేవని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా ఉండేందుకుగాను ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్ని జిల్లా కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత సంబంధిత జిల్లా అధికారితో పాటు, సిబ్బంది పైన ఉందని, వారి కార్యాలయాలను శుభ్రంగా ఉంచడమే కాకుండా, కలెక్టర్ కార్యాలయంలోని అన్ని కారిడార్లు శుభ్రంగా ఉంచాలన్నారు. కార్యాలయంలో బూజు, దుమ్ము,ధూళి ఉండకుండా శుభ్రం చేయాలని, అలాగే కార్యాలయ ఆవరణలో, బయటి వైపు ఎలాంటి పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలని, రూఫ్ పైన సైతం ఎలాంటి మొక్కలు, చెత్త,చెదారం ఉండకూడదు అని అన్నారు. రెండు రోజులపాటు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని, రాబోయే నాలుగు రోజులు ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సెక్షన్ల విభాగాల అధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని అన్ని టాయిలెట్స్ ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అవసరమైతే స్కావెంజర్స్ సంఖ్యను పెంచాలన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్ ,జిల్లా ఇన్ఫార్మాటిక్ అధికారి గణపతి రావు,ఆయా విభాగాల పర్యవేక్షకులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాగా టేలి కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచంద్ర , అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి, అధికారులు హాజరయ్యారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు
### బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి
### నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జులై 2. (క్విక్ టుడే ) :** నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదేవిధంగా జులైలో ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆపరేషన్ ముష్కన్-10 కార్యక్రమలో మాట్లాడుతూ జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 18సంవత్సరాల లోపు తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, వివిధ కంపనిలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ శరత్ చంద్ర పవర్ హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హెూటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చరించారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలి అని బాలకార్మిక వ్యవస్థకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని ఎస్పీ కోరినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్పీ రాములు నాయక్,యస్బి డియస్పీ రమేశ్,డి.సి.ఆర్.బి డియస్పీ సైదా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ కృష్ణ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ సక్కుబాయి,అస్సిస్టెంట్ లేబర్ ఆపిసర్ రాజు, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లకు

# పక్కాభవనాలు నిర్మించాలి

### కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగునాగార్జున



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.జూలై 2. (క్విక్ టుడే ) :** నల్లగొండ జిల్లాలో సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించి ఇవ్వాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం కెవిపిఎస్ నకిరేకల్ కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణ కేంద్రంలో సంక్షేమ హాస్టలను పరిశీలించి విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారిన సంక్షేమ హాస్టల్లో తీరు మారలేదని వానొస్తే వలవల ఎండోస్తే గలగల తీరుగా ఉందని అన్నారు. జిల్లాలో సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు లేకపోవడం వలన అరకొర సౌకర్యాలతో విద్యార్థినీ విద్యార్థులు అసౌకర్యాలకు గురై అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా ప్రతి మండలంలో సంక్షేమ హాస్టల్లో నిర్మించి ఇవ్వొచ్చని తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి మల్లిస్తూ తమ స్వార్ధ ప్రయోజనాలకు పాలకులు వాడుకుంటున్నారని తెలిపారు. సంక్షేమ హాస్టల్ లో మెనూ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాత్రి వాచ్మెన్లు స్వీపర్లు వంట మనుషుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. సంక్షేమ హాస్టళ్లకు మ్యాట్రిన్లు వార్డెన్లను ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ఒకరికి రెండు మూడు హాస్టల్లో పరిస్థితి మారాలన్నారు. సంక్షేమ హాస్టల్లో వద్దనే నివాసముండి విద్యార్థినీ విద్యార్థులను కంటికి రెప్పలా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టల్లో సర్వేలు నిర్వహించి సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, అరవింద్, జమదగ్ని, తదితరులు పాల్గొన్నారు.

# గబ్బు.. జబ్బు!

## సర్కార్ దవాఖానలో దుర్వాసన మధ్య వైద్య సేవలు





- అయోమయంలో ప్రజలు
- నిండి పొంగిపొర్లుతున్న సెప్టిక్ ట్యాంకులు
- దారిపై పారుతున్న మురుగు
- ముక్కులు మూసుకుంటున్న పేషెంట్లు
- అపరిశుభ్రతపై సహాయకులు అసహనం
- కొన్ని నెలలుగా సమస్య ఉన్న పరిష్కారం కాని వైనం
- సమస్య పరిష్కరిస్తారా వదిలేస్తారా?







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూలై 2(క్విక్ టుడే):** జబ్బులను తగ్గించుకునేందుకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తే ఇక్కడి వాతావరణం చూసిన తర్వాత కొత్త జబ్బులు అంటుకునే ప్రమాదం ఉందని పేషంట్లతో వచ్చే సహాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుభ్రతతో కనిపించాల్సిన సర్కార్ దవాఖాన అపరిశుభ్రతతో దర్శనం ఇవ్వడంతో పాటు మురుగు కంపు కొట్టడం వల్ల ఇటు పేషెంట్లకు అటు సహాయకులకు శాపంగా మారింది. దుర్వాసన మధ్య వైద్య సేవలు కొనసాగడం పట్ల కలవర పెడుతుంది. ఈ సమస్య గత కొన్ని నెలలుగా ఉంటున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేకపోవడం విమర్శలకు తావిస్తున్న పరిస్థితి నెలకొంది. భద్రాద్రి జిల్లా కేంద్రంలో ఉన్న అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలకు నిలయంగా నిలుస్తుందని పలువురు వ్యాఖ్యానించడం గమనార్హం. ప్రతిరోజు వందల సంఖ్యలో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సహాయకులకు మురుగునీరు దర్శనం ఇవ్వడంతో పాటు కంపును ఆస్వాదించాల్సిన దుస్థితి నెలకొందని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య గత కొన్ని నెలలుగా పట్టిపీడిస్తున్న పట్టించుకునే దిక్కు లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలోని క్యాజువాలిటీ విభాగం ముందు జనరల్ విభాగం ముందు మరుగుదొడ్లకు సంబంధించిన సెప్టిక్ ట్యాంకులు నిండిపోయి మురుగు నీరు అంత బయటకు వచ్చి రహదారులపై పారుతున్న పరిస్థితి కనబడుతున్న పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. మరుగుదొడ్ల మురుగు నీరు రహదారులపై పారడంతో పాటుగా బయటికి సైతం వస్తుండడంతో రాకపోకలు సాగించే ప్రజలకు ఇబ్బంది కరంగా మారింది. నిండిన సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేయించే విధంగా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని సహాయకులు ప్రశ్నిస్తున్నారు. నిండిన సెప్టిక్ ట్యాంకుల పక్కన పేషెంట్లతో వచ్చే కొందరు సహాయకులు భోజనాలు చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. సెప్టిక్ ట్యాంక్ లో సంబంధించిన పైపులు కూడా పాకురు పట్టి కనబడుతున్నాయి. ఆసుపత్రికి వచ్చే ప్రతి పేషెంట్ కి సహాయకుడికి మంచి వాతావరణం కనిపించాల్సింది పోయి దుర్వాసనతో వెదజల్లే వాతావరణం ఎదురవుతున్న దారుణ పరిస్థితి నెలకొంది. అసలే రోగాల సీజన్ అందులోనూ ఆస్పత్రిలో అపరిశుభ్రత ఉండటం వల్ల ఆస్పత్రికి వచ్చే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై సంబంధిత వైద్యాధికారులు దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

### అనుచిత వాఖ్యలపై రాహుల్ గాంధీ
## బహిరంగ క్షమాపణ చెప్పాలి
### నల్లగొండ పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి పాలకూరి రవి గౌడ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.జులై 2. (క్విక్ టుడే) :** లోక్ సభలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని నల్గొండ పార్లమెంటు కాంటేస్డెడ్ అభ్యర్థి పాలకూరి రవిగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొత్తం హిందూ సమాజాన్ని హింసాత్మకంగా పిలవడం చాలా తీవ్రమైన సమస్య అని హిందూ ఓటర్ల మద్దతుతో రాయ్ బరేలి నుండి యం పి అయిన సంగతి నెల గడవకముందే మరచిపోయి మొత్తం హిందూ సమాజాన్ని అవమానపరిచాయి అని రవి గౌడ్ అన్నారు..లోక్ సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ రెండో తప్పు చేశారు ఇంతముందు పార్లమెంటులో తన భావవ్యక్తీకరణకు ఆంగ్ల భాషను మాధ్యమంగా ఎంచుకున్న ఆయన ఈసారి మొత్తం హిందూ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని హిందువులుగా పిలుచుకునేవారు వేషం హింస మరియు అబద్ధాలతో మునిగిపోయారు అని ఆయన అన్నారు.. ప్రతి మనిషికి ఒక మతం ఒక కులం ఉంటుంది మరి రాహుల్ గాంధీ తన మతం తన కులం గురించి ప్రజలకు నేటికీ అయోమయంగానే ఉన్నారు అని ఎద్దేవా చేశారు.. హిందువులపై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణలు తెలియజేయాలని నల్గొండ పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి పాలకూరి రవి గౌడ్ డిమాండ్ చేశారు.

## రైతుబంధు అమలుపై ప్రత్యేక సమావేశం



**గుండాల, క్విక్ టుడే :** గుండాల మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో మంగళవారం రైతుబంధు అమలుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ లింగాల బిక్షం మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 80% ప్రజలు వ్యవసా యాన్ని నమ్ముకుని జీవిస్తున్నారని వారికి ప్రభుత్వం ద్వారా అన్ని రకాల ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. రైతుల అభిప్రాయ సేకరణ మేరకే రైతుబంధు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులకు పది ఎకరాల వరకు కూడా రైతుబంధు ఇచ్చి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా బాధ్యత బ్యాంక్ అధికారులపై ఉన్నదని అన్నారు. రైతులు కౌలుకు తీసుకున్న భూముల వివరాలు అగ్రికల్చర్ వారి ద్వారా సేకరించి వారికి కూడా రైతుబంధు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతుల అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి మోత్కూర్ సహకార బ్యాంక్ సిబ్బంది నాగమణి సింగిల్ విండో డైరెక్టర్లు విద్యాసాగర్ రెడ్డి, మందర రామకృష్ణారెడ్డి పొన్నగని అంజయ్య, ఉప్పలయ్య బ్రాహ్మణ పెల్లి శ్రీను వ్యవసాయ అధికారి లావణ్య ఏఈఓ క్రాంతి ఆకాంక్ష సిబ్బంది సీఈఓ నాగయ్య హనుమంతు సోమన్న మంగ తదితరులు పాల్గొన్నారు

### వంగపల్లి దీక్షను
# విజయవంతం చేయాలి

### ఎం ఆర్ పి ఎస్ టి ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్ మాదిగ

### వర్గీకరణ సాధనకై ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహణ



నల్లగొండ జిల్లా ప్రతినిధి.జులై 2.( క్విక్ టుడే ) : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈనెల 7న హైదరాబాద్లో నిర్వహించబోయే ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ దీక్షను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు మారుపాక నరేందర్ మాదిగ కోరారు. ఎస్సీల వర్గీకరణ అంశాన్ని పరిష్కరించకుండా జాప్యం చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్ర వైఖరికి నిరసనగా ఏం.అర్.పి.ఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 07న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర చేపట్టబోయే దీక్షకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్ మాదిగ మాట్లాడుతూ మాదిగలకు ఎస్సీ ఏ.బి.సి.డి వర్గీకరణ ద్వారానే విద్యా,ఉద్యోగ రంగాల్లో అవకాశాలు లభిస్తాయని జస్టిస్ రామ చంద్రరాజు కమిషన్ మాదిగ స్థితి గతులను అధ్యయనం చేసి వర్గీకరణకు అనుకూలంగా నివేదిక ఇచ్చింది అన్నారు. తదనంతరం 2000 నుండి 2004 వరకు నాలుగు సంవత్సరాలు వర్గీకరణ అమలు కావడం వల్ల దాదాపుగా ఉమ్మడి రాష్ట్రంలో ఇరవై రెండు వేల మంది మాదిగలు ఉద్యోగ అవకాశాలు పొందారు అన్నారు, అదేవిధంగా వివిధ కమీషన్ల నివేదికలు ఎస్సీలలో ఉన్నట్టువంటి 59 ఉపకులల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఒకే వర్గం వారు రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్నారని స్పష్టంగా చెప్పిన, రాజకీయ పార్టీలు మేము వర్గీకరణకు మద్దతు ఇస్తాం అని రేపు మాపు అని మాదిగలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ మభ్యపెడుతూ 30 ఏండ్ల వర్గీకరణ అంశం మాదిగల్లో రాచపుండు మానకుండా చేశారని వాపోయారు. ఇందుకు మాదిగ జాతికి వర్గీకరణనే ముఖ్యమని జాతికి వర్గీకరణ ఇవ్వకుండా మాదిగ జాతి మన్ననలు పొందలేరని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టాలని గుర్తు చేయడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలని, నిద్ర మత్తులో ఉన్న పార్టీల కళ్లు తెరిచే విధంగా ఎం.ఆర్.పి.ఎస్ ఆవిర్భవించి 30 వసంతాలు పూర్తి అయిన సందర్భగా న్యాయమైన వర్గీకరణ సాధన కోసం దీక్షకు రాష్ట్ర నాయకత్వం పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. కావున జూలై 07 న జరిగే దీక్షకు జిల్లా నుండి అధిక సంఖ్యలో ఇందిరాపార్క్ తరలి వెళ్ళి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొండి కత్తి అశోక్, ఉట్కూరి మోహన్ మాదిగ, మాదిగ, హరి మాదిగ,కిరణ్ మాదిగ, కుందూరు శ్రావణ్ , రాకేశ్, మహేశ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలలో స్టాఫ్ కొరత తీర్చాలి

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి
### పాలడుగు ప్రభావతి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.జులై 2. (క్విక్ టుడే) :** నిరుపేదలకు ప్రాథమికంగా వైద్యం అందించే పీహెచ్సీలలో స్టాఫ్ కొరత తీవ్రంగా ఉందని, అవసరమైన స్టాఫ్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నార్కట్ పల్లి పీహెచ్సీ కట్టంగూరు పిహెచ్సి లను ఐద్వా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పీహెచ్సీలకు మెయింటెనెన్స్ నిధులు రాకపోవడంతో కనీస సౌకర్యాలు కరువైనాయని అన్నారు. కనీసం స్వీపర్ కూడా లేరని అన్నారు. రాత్రి వాచ్మెన్లు అసలే లేరని తెలిపారు. అవసరమైన అన్ని రకాల మందులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమయపాలన పాటించి డాక్టర్లు నర్సులు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు ప్రభుత్వం పీహెచ్సీలను బలోపేతం చేస్తూ సబ్ సెంటర్లు నర్సులు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్యం అందించాలన్నారు జిల్లావ్యాప్తంగా సెకండ్ ఏఎన్ఎం ఏఎన్ఎం పోస్టులు ఖాళీ ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని తెలియజేశారు. నార్కట్పల్లి లో బాత్ రూములు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ జాలే యాదమ్మ సుకన్య రుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలి

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్, జూన్ 02, క్విక్ టుడే న్యూస్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు కృషి చేయడం లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ముందున్నారని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి కొనియాడారు. మంగళవారం రోజున మేడ్చల్ జిల్లా లో జడ్పిటిసి, ఎంపీపీ పదవీకాలం ముగుస్తున్నందున జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ దిలీప్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో ముందుందిన్నారు. అధికారుల కృషి ప్రజాప్రతినిధుల సమన్వయంతో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు తోడ్పడ్డారని అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు కొనసాగించాలని జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి కోరారు. జిల్లాలో పనిచేసిన అధికారులందరి సహాయ సహకారాలు ఉన్నందున మండల, గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించడంలో అధికారుల కృషి మరవలేదని కొనియాడారు. ఈ ఐదు సంవత్సరాలలో ప్రతి గ్రామంలో వ్యవసాయం, రోడ్లు, వైకుంఠధామాలు, కరెంటు,నర్సరీలు, డంపింగ్ యార్డు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు. సహకరించిన ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పత్రికా ప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవీకాలం పూర్తి చేసుకుంటున్న జడ్పిటిసి,ఎంపీపీ లను జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఘనంగా శాలువా, మెమొంట్ లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.జులై 2. (క్విక్ టుడే ) :** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో రాయబరెలి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పై నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ మాట్లాడుతూ.. హిందువులపై, కాంగ్రెస్ పార్టీవిషం చిమ్ముతున్నదన్నారు. పార్లమెంట్ సాక్షిగా హిందువులను రాయబరాలి ఎంపీ రాహుల్ గాంధీ కించపరుస్తున్నాడన్నారు. కాంగ్రెస్ విధానం మొదటి నుండి హిందువులకు వ్యతిరేకంఅన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలలో హిందువులను కించపర్చిన రాహుల్ గాంధీ తీరుపై నల్గొండ జిల్లా బీజేవైఎం జిల్లా కమిటీ స్పందించారు. పార్లమెంట్లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ హిందువు అని చెప్పుకునేవారు,హిందుత్వం కోసం పని చేసే వారు హింస ను మరియు అసత్యాన్ని మాట్లాడుతారని అన్నాడు, దీన్ని వంగూరి రాఖీ తీవ్రంగా ఖండించారు.భారత దేశం ఎప్పుడూ కూడ ఎవరిపై దాడులు చేయలేదని,మతాలకు సంబందించిన వ్యక్తుల యొక్క దాడులను తట్టుకొని ఈ దేశం నిలబడిందని అన్నారు. ఈ దేశం ఎప్పుడూ అక్రమాలు చేయలేదని ,హింస ను ప్రేరేపించలేదని ప్రపంచమంతా ఒక్కటేనని చెప్పే ధర్మం హిందుత్వమని అన్నారు.

### హిందువులందరూ దీన్ని గమనించాలి..

కానీ కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాల కోసం నేడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ యొక్క మనస్తత్వాన్ని, అలోచన విధానాన్ని బయటపెట్టాడని అన్నారు. దేశంలోని హిందువులందరూ దీన్ని గమనించాలని,వీటిని తీవ్రంగా ఖండించాలని,కాంగ్రెస్ పార్టీ అలోచన విధానం దేశానికి ఎంతో ప్రమాదకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అలోచన విధానం మానుకోవాలని వంగూరి రాఖీ గారు డిమాండ్ చేసారు. ఇట్టి విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని వన్ టౌన్ సిఐని కోరారు.

# నూనెగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

## సిపిఎం ఆధ్వర్యంలో పోరుబాట




**గుండాల క్విక్ టుడే :** గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నూనెగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సిపియం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పోరాడి సాధించుకున్న బస్సు సౌఖర్యం మూన్నాల్ల ముచ్చటగానే మిగిలి పోయిందన్నారు. 2019 కరోనా మహమ్మారి కారణంతో నిలిపివేసిన ఆర్టీసి యాదగిరిగుట్ట డిపో అదికారులు మూడున్నర సంవత్సరాలైనప్పటికీ పునరుద్దరించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం సౌఖర్యం గ్రామ ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిందన్నారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, వికలాంగులు, మహిళలు నూనెగూడెం నుండి గుండాల మండల కేంద్రానికి రెండు కిలోమీటర్లు,సీతారాంపురం స్టేజి వద్దకు నాలుగు కిలోమీటర్లు దూరం కాలినడకన ప్రయాణించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని అనేకసార్లు ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ దృష్టికి తీసుకుపోయినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య వెంటనే జోక్యం చేసుకొని నూనెగూడెం నుండి ఉప్పల్ వరకు రోజుకు రెండు ట్రిప్పులు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.లేనియెడల గ్రామంలోని యువకులను మహిళలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూనం సైదులు, నర్సయ్య, అనసూర్య,తొట్ల రమేష్, అండెం యాదిరెడ్డి, అంజిరెడ్డి, మచ్చ రామచంద్రయ్య,రాంరెడ్డి, నాగరాజు, యాదగిరి పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**భూపాలపల్లి, క్విక్ టుడే న్యూస్ :** భూపాలపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎండోమెంట్ అధికారులతో కలిసి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రావు, అసిస్టెంట్ కమిషనర్ సునీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ రావు, ఏఈ దుర్గాప్రసాద్, భూపాలపల్లి డివిజన్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీక్షలో అధికారులతో నియోజకవర్గంలోని పలు దేవాలయాలపైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చర్చ జరిపారు. ముఖ్యంగా రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయ అభివృద్ధి, చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలోని నాపాక ఆలయ అభివృద్ధితో పాటు పలు దేవాలయాల అభివృద్ధికి సంబంధించి చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నదని, అందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు సూచించారు.

# ఇక నుంచి ఆన్‌లైన్‌లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, జూలై 02, క్విక్ టుడే న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను ఇక నుంచి ఆన్ లైన్ లో స్వీకరించనున్నారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందు కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్ సైట్ ను రూపొందించారు. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వెబ్ సైట్ ను మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పెట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక ముందు ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను ఈ వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖ ను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తు దారుల బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా అప్లికేషన్ ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ ఎఫ్ అప్లికేషన్ ను ఆమోదించి చెక్ ను సిద్ధం చేస్తారు. చెక్ పైన తప్పని సరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్ ను ముద్రిస్తారు. దీని వల్ల చెక్ పక్కదారి పట్టే అవకాశం ఉండదు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు చెక్ లను స్వయంగా దరఖాస్తుదారులకు అందజేస్తారు. ఈ నెల 15 తర్వాత సీఎంఆర్ఎఫ్ ధరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారు. %ష్ట్రజూం//ఎఎతీట్.వశ్రీఖఅస్త్రుఆఖ.ప్రశీజ.ఱఅ% సైట్ లో దరఖాస్తు అందుబాటులో ఉంటుంది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**భూపాలపల్లి/ జగణపురం / రేగొండ :** జిల్లా క్విక్ టుడే న్యూస్ : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం చెల్పూర్ తో పాటు రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా మండలాల పీఏసీఎస్ చైర్మన్ల అధ్యక్షతన నిర్వహించిన రైతుల మహాజన సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ఈ రెండు సమావేశాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, రుణమాఫీ అమలు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశాలల్లో పాల్గొన్న పలువురు రైతులు 5 నుండి 10 ఎకరాల లోపు భూమి కలిగి ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. రియల్ ఎస్టేట్ భూములు, పట్టా కలిగిన గుట్టలకు, చెరువులకు, కుంటలకు సహాయం ఇవ్వొద్దని రైతులు కోరారు. వాస్తవంగా సాగు చేసుకునే రైతులతో పాటు కౌలు రైతులకు సహాయం చేసి, రైతు భీమాను కొనసాగించేలా చూడాలని కోరగా, ఎమ్మెల్యే స్పందిస్తూ తమ విలువైన సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

